క్లుప్తంగా

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పర్చుకోవాలి



మాట్లాడుతున్న న్యాయమూర్తి చందన

దుబ్బాక: విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని లక్ష్యం దిశగా ముందుకు సాగాలని దుబ్బాక ప్రథమ శ్రేణి న్యాయమూర్తి చందన అన్నారు. గురువారం యాంటీ ర్యాగింగ్ డే పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ర్యాగింగ్ అనార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ధైర్యంగా పరిష్కరించే ఆలోచనలను పెంచుకోవాలన్నారు. కళాశాలలో ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే విద్యార్థులు వెంటనే కళాశాల ప్రిన్సిపాల్‌కు గానీ, డయల్ 100కు గానీ కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. ప్రతీ విద్యార్థి చట్టాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో దుబ్బాక స్టేషన్ ఆఫీసర్ బత్తుల మహేందర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తిరుపతి, కళాశాల సిబ్బంది తదితరులున్నారు.

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



ఎమ్మెల్యేకు ప్రసాదం అందిస్తున్న ఆలయ కమిటీ బాధ్యులు

దుబ్బాక: పట్టణంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాలాజీ దేవాలయంలో ఆగస్టు 23 తేదీ నుంచి 28 వరకు జరిగే వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని గురువారం ఆలయ కమిటీ బాధ్యులు ఎమ్మెల్యే రఘునందన్ రావుకు ఆహ్వానం అందించారు. అనంతరం ఎమ్మెల్యేకు స్వామివారి ప్రసాదాన్ని అందించారు. కార్యక్రమంలో ఆలయ పురోహితుడు లక్ష్మినర్సింహచారీ, ఆలయ కమిటీ బాధ్యులు రాజు, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

ఈవీఎంలపై అవగాహన అవసరం



ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న రెవెన్యూ అధికారులు

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని మహ్మదాపూర్, నాగారం, ఉమ్మాపూర్ గ్రామాల్లో ప్రజలకు గురువారం ఈవీఎంల వినియోగంపై రెవెన్యూ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎంలను వినియోగిస్తారని అందరూ అవగాహన పెంచుకోవాలని చెప్పారు. కొత్తగా ఓటు హక్కు పొందిన వారితో మాక్ పోలింగ్ నిర్వహించి ఓటు హక్కు గురించి వివరించారు. కార్యక్రమంలో ఆర్ఐ సుహాసిని, కరీం, సర్పంచ్‌లు పిట్టల సంపత్, బత్తుల సునీత తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి సాయం

రాయపోలు(దుబ్బాక): రాయపోలుకు చెందిన కుమ్మరి ఎలక్షన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతనికి భార్య, కొడుకు ఉన్నారు. విషయం తెలుసుకున్న తనతో 10వ తరగతి చదువుకున్న 1999–2000 బ్యాచ్ విద్యార్థులు తలాకొంత డబ్బులు జమచేసుకొని రూ.10వేలకు పైగా నగదు బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు.

రుద్రేశ్వర ఆలయంలో పూజలు

కొండపాక(గజ్వేల్): మండల కేంద్రమైన కొండపాలోని రుద్రేశ్వర ఆలయంలో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం సీడీఆర్ సేనా సభ్యులు దొమ్మాట మహిపాల్‌రెడ్డి, మంచాల కనకరాంలు, రేపాక స్వామి తదితరులు ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. అనంతరం బాలుర వసతి గృహంలో పండ్లు, బ్రెడ్లు, పాలు పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అనుభవించేలా భగవంతుడిని ప్రార్థించామన్నారు. కార్యక్రమంలో నల్ల యాదగిరి, ఆరుట్ల కనకయ్య, కనకరాంలు, బలిజ రవి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యతతో మధ్యాహ్న భోజనం అందించాలని ఏఐపీఎస్‌యూ జిల్లా కన్వీనర్లు రమేశ్, రాజు అన్నారు. గురువారం సిద్దిపేటలోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఏఐపీఎస్‌యూ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్కార్ బడుల్లో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందివ్వని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐపీఎస్‌యూ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ఇలా.. రాకపోకలు ఎలా?

- నాలుగు నెలలుగా వాహనదారుల అవస్థలు
- పట్టించుకోని అధికారులు



బెజ్జంకి-బేగంపేట రోడ్డుపై కంకర వేసి వదిలేసిన దృశ్యం

బెజ్జంకి(సిద్దిపేట): ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రోడ్ల మరమ్మతులకు లక్షల్లో నిధులు మంజూరు చేస్తోంది. కానీ అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో లక్ష్యం నీరుగారుతోంది. మరమ్మతులకు నిధులు మంజూరు చేసినా పట్టించుకునే వారు లేక వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. బెజ్జంకి-బేగంపేట రోడ్డుపై కంకర వేసి నెలలు గడుస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. అధికారులు స్పందించి పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మండలంలోని ప్రధాన రహదారులలో ఒకటైన బెజ్జంకి–బేగంపేట రోడ్డు పనుల్లో జాప్యంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దశాబ్ద కాలంగా పూర్తిస్థాయిలో రోడ్డు మరమ్మతులు లేక గుంతల రోడ్డుతో అవస్థలు పడగా.. మార్చి నెల నుంచి రోడ్డుపై కంకర పోసి వదిలేసిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. బెజ్జంకి–బేగంపేట, గూడెం, వడ్లూరు, లక్ష్మీపూర్ గ్రామాలతో పాటు గన్నేరువరంలోని పలు గ్రామాల ప్రజలు నిత్యం ఈరోడ్డుపై రాకపోకలు సాగిస్తుంటారు. సుమారు 4కిలోమీటర్ల రోడ్డు పనుల్లో ఇటీవల కొంతమేరకు రోలింగ్ చేసి వదిలేశారు. రోడ్డుపై కంకరతో వాహనాలు నడపలేక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని వాహనదారులు, స్థానికులు డిమాండ్‌చేస్తున్నారు. ఈ విషయంపై ఆర్అండ్‌బీఏఈ ఖాజా ముజాఫర్‌ని వివరణ కోరగా.. కాంట్రాక్టర్‌కు పనులు ఎక్కువగా ఉండడంతో జాప్యం జరిగింది. మొదటి ప్రాధాన్యతగా రోడ్డు పనులు పూర్తి చేయాలని సూచించాం. త్వరలోనే పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వెంటనే పనులు చేపట్టాలి



బెజ్జంకి, బెజ్జంకి–బేగంపేట రోడ్డు పనుల జాప్యంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రమాదాలకు గురవుతున్నారు. కంకర కుప్పలు పోసి నెలలు గడుస్తున్నా పనులు చేపట్టకపోవడం బాధాకరం. అధికారులు చొరవ తీసుకొని పనులు త్వరగా పూర్తి చేయాలి.

–శీలం నర్సయ్య, బేగంపేట

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

నంగునూరు(సిద్దిపేట): మంత్రి హరీశ్‌రావు సహకారంతో గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. నర్మేటలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఒంటరి మహి ళలు, నిరుపేదలు, కార్మికుల కుటుంబానికి చెందిన వారికి ఉచిత శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్లు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అజీద్, ఎంపీటీసీ బాబు, పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పద్మారెడ్డి, సీసీ లింగం, రాజిరెడ్డి, నారాయణ, శ్రీనివాస్, యాదగిరి, భాగ్యలక్ష్మి, మౌనిక, శైలజ తదితరులు పాల్గొన్నారు.

మార్మోగిన రామ నామస్మరణ



రామనామ సంకీర్తన చేస్తున్న భక్తులు

చేర్యాల(సిద్దిపేట): పట్టణంలోని శృంగేరినగర్ సద్గురు సదన్‌లో గురువారం చేపట్టిన రామనామ సంకీర్తనతో చేర్యాల మార్మోగింది. హరేరామ నామ శతకోటి మహాయజ్ఞంలో భాగంగా గతేడాది నుంచి ప్రతి ఏకాదశి రోజు ఈ సంకీర్తన నిర్వహిస్తున్నారు. నగర సంకీర్తన భక్తసమాజం ఆధ్వర్యంలో చేపట్టిన ఏకాదశి నగర సంకీర్తన ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా ఉదయం 6 గంటలకు ప్రారంభమై సాయత్రం 6 గంటల వరకు సాగింది. సంకీర్తనలో చేర్యాల పట్టణంతో పాటు గుర్జకుంట, దూల్మిట్ట, చుంచనకోట, గాగిళ్లాపురం, నర్సాయపల్లి, మద్దూరు, జగదేవ్‌పూర్, మర్కుక్ గ్రామాల నగర సంకీర్తన భక్తసమాజం సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సద్గురు సదనం నిర్వాహకులు మహాన్నదానం చేశారు.

బెల్ట్ షాపులను నియంత్రించాలి

ఎక్సైజ్ కార్యాలయం ఎదుట బీజేవైఎం నాయకుల ధర్నా



ఎక్సైజ్ ఇన్‌చార్జి సీఐ దామోదర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

హుస్నాబాద్: గ్రామాల్లో విచ్చలవిడిగా నడుపుతున్న బెల్ట్ షాపులను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేశ్ మాట్లాడుతూ.. ఒక్కో గ్రామంలో 10 వరకు బెల్ట్‌షాపులు ఉన్నాయని, బెల్ట్‌షాపుల యాజమాన్యాలు 24 గంటలు మద్యం అమ్ముతున్నారని తెలిపారు. ఉదయం నుంచే మద్యం అమ్ముకుంటూ యువకులు, పెద్దలను మద్యానికి బానిస చేస్తున్నారని ఆరోపించాడు. అధికారుల అనుమతులు లేకుండా యథేచ్ఛగా బెల్ట్ షాపులు నడుపుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. మద్యం మత్తుల్లో యువకుల మధ్య గొడవలు జరుగుతుండటంతో మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. మండల సర్వసభ్య సమావేశాల్లో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పలుమార్లు బెల్ట్‌షాపులను నియంత్రించాలని తీర్మానం చేసిన అధికారులు స్పందించడం లేదన్నారు. కొన్ని గ్రామ పంచాయతీ మద్యం అమ్మకాలను నిషేధించాలని తీర్మానించిన అధికారుల అండదండలతో మద్యాన్ని అమ్ముతున్నారని నరేశ్ తెలిపారు. అనంతరం ఎక్సైజ్ ఇన్‌చార్జి సీఐ దామోదర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ అక్కన్నపేట మండల అధ్యక్షుడు వీరాచారి, నాయకులు రవి, సమ్మయ్య, అరుణ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



ధర్నా చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

గజ్వేల్‌రూరల్: విద్యుత్ ఉద్యోగులపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని టీఎస్‌యూఈఈయూ–సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. మనోహరాబాద్‌లో విద్యుత్ ఉద్యోగులపై జరిగిన దాడిని ఖండిస్తూ గురువారం మండలంలోని కొడకండ్లలో గల 400కేవీ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా టీఎస్‌యూఈఈయూ–సీఐటీయూ నాయకులు చంద్రారెడ్డి, మధులు మాట్లాడుతూ.. ప్రజలకు ప్రతినిత్యం 24గంటల పాటు అందుబాటులో ఉంటున్న విద్యుత్ ఉద్యోగులపై దాడికి పాల్పడడం సరికాదన్నారు. మనోహరాబాద్‌లో విధి నిర్వహణలో భాగంగా విద్యుత్ లైన్ల వద్ద ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోకుండా ట్రీకటింగ్‌కు వెళ్లిన వారిపై విద్యుత్ ఉద్యోగులు, సిబ్బందిపై చేసిన దాడిని ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలతో తాము విధులను నిర్వర్తించలేకపోతున్నామని, ఈ ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, అశోక్, యాదగిరి, కైలాసం, చంద్రం, యాదగిరిగౌడ్, శ్రీనివాస్, కుమార్, స్వామి, కనకయ్య, గిరి బాబు, బాలాజీ, పరశురాములు, లింగం, కిషన్, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్లకు ప్రొఫెషనల్ విలువ

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్: ఆధునిక యుగంలో ఎన్ని సెల్‌ఫోన్లు వచ్చిన ప్రొఫెషనల్‌గా ఫొటోగ్రాఫర్లకు సమాజంలో మంచి గుర్తింపు విలువ ఉంటుందని ఎమ్మెల్యే సతీశ్ కుమార్ అన్నారు. పట్టణంలోని ఎస్‌ఆర్‌ఎల్ ఫంక్షన్‌లో గురువారం హుస్నాబాద్ డివిజన్ ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మాట్లాడుతూ.. చరిత్రకు సాక్ష్యం ఫొటో నిదర్శనంగా నిలుస్తోందన్నారు. ఫొటో, వీడియోలు తీయడం ఓ కళ అని, ఆ కళతో ఎంతో మంది ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఫొటోగ్రాఫర్ల భవన నిర్మాణానికి స్థలం, నిధులు ఇస్తామని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ హామీనిచ్చారు. సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత, ఎంపీపీ మాలోతు లక్ష్మి, జెడ్పీటీసీ మంగ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజని, మండల ఫొటో, వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడు రాజు, నాయకులు శ్రీనివాస్, రాజ్‌కుమార్, రాము, గణేశ్, విక్రమ్, సురేష్, రవికుమార్ తదితరులు ఉన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండ

కోహెడరూరల్(హుస్నాబాద్): బీఆర్‌ఎస్ పార్టీ ప్రతీ కార్యకర్త కుటుంబాన్ని ఆదుకుంటుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అన్నారు. కోహెడ మండలంలోని గుండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త మద్దెల లక్ష్మణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అతని కుటుంబానికి పార్టీ నుంచి మంజూరైన బీమా మొత్తం రూ.2లక్షలను మృతుడి భార్య లావణ్యకు ఎమ్మెల్యే అందిచారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, సర్పంచ్ ఓరుగంటి అశోక్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి**

చిన్నకోడూరు(సిద్దిపేట): జూన్ 2023 వరకు నూతనంగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు ఆగస్టు 5 వరకు రైతుబీమాకు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి జయంత్ కుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. 18 నుంచి 59 ఏళ్ల వయస్సుగల రైతులు బీమాకు అర్హులన్నారు. ఇదివరకు బీమా చేయించుకున్న రైతులు ఏదేని తప్పులున్నా సరి చేసుకునేందుకు, నామిని పేరును మార్చుకునేందుకు అవకాశం ఉందన్నారు.

◆ **ఏఎన్‌ఎం, వాచ్‌మెన్ పోస్టుకు దరఖాస్తులు**

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని ఇబ్రహీంనగర్ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో ఏఎన్‌ఎం, వాచ్‌మెన్ పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంఈఓ దేశిరెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వసతి గృహంలో 58 ఏళ్ల వయస్సు కలిగిన మహిళా వాచ్‌మెన్, ఏఎన్‌ఎం పోస్టులకు ఎంఈఓ కార్యాలయంలో 15 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

◆ **ఐటీఐలో దరఖాస్తుల ఆహ్వానం**

సిద్దిపేటరూరల్: జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలోని నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ట్రైనింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు రెండో విడతగా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ వి.వి.సుబ్బలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పాసైన విద్యార్థులు https//iti.telangana.gov.inలో ఈ నెల 31వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సిద్దిపేట ప్రభుత్వ ఐటీఐలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్, కంప్యూటర్, మెకానిక్ డీజిల్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

◆ **దుబ్బాక ఐటీఐ కళాశాలలో..**

దుబ్బాక: దుబ్బాక ఐటీఐ కళాశాలలో ప్రవేశానికి రెండోవిడత దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు దుబ్బాక ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు జూలై 31వ తేదీ లోపు https://iti.telangana.gov.inలో ఫోన్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

◆ **సమస్యలు పరిష్కరించాలి**

హుస్నాబాద్‌రూరల్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు వారు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వేతనాలు పెంచాలని, హెచ్‌ఆర్‌పీ పాలసీ వర్తింపజేయాలని డిమాండ్లను వివరించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలను అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సదానందం, అన్నపూర్ణ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

◆ **వ్యక్తిని చూడకండి.. బీజేపీకే ఓటు వేయండి**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): వ్యక్తిని చూడకుండానే దేశం, రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే బీజేపీకే ఓటు వేయాలని బీజేపీ సీనియర్ నాయకుడు నాయిని నరోత్తంరెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేట నియోజకవర్గ బీజేపీ నాయకులతో వర్చువల్ సమావేశంలో మాట్లాడారు. సిద్దిపేట నియోజకవర్గంలో 25వేల హిందూ కుటుంబాలు ఉన్నాయని, వారందరూ బీజేపీకి ఓటు వేస్తే విజయం సాధ్యమవుతుందన్నారు. ఐదేళ్లు కష్టపడి పార్టీ కోసం పనిచేస్తే పోలింగ్ రోజు కొందరు బీజేపీ నాయకులే ఓటింగ్ విధానాన్ని నీరుగారుస్తున్నారన్నారు. సిద్దిపేట మంత్రి హరీశ్‌రావు సొంత గడ్డ కాదన్నారు.

కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి



మిరుదొడ్డి(దుబ్బాక): సమ్మెలో కూర్చున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

మిరుదొడ్డి(దుబ్బాక): రాష్ట్ర వ్యాప్తంగా జీపీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వచ్చే నెల మొదటి వారంలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావిస్తానని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు తెలిపారు. గురువారం మిరుదొడ్డిలో జీపీ కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. కార్మికులతో కలిసి సమ్మెలో కూర్చున్నారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే అత్యధిక ఉత్తమ గ్రామ పంచాయతీల అవార్డులు తెలంగాణ రాష్ట్రానికే దక్కుతున్నాయని, పల్లెలు అందంగా అద్దంలా మెరుస్తున్నాయని చెప్పుకునే మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్‌కు కార్మికుల కష్టాలు కనిపించడం లేదా అంటూ మండిపడ్డారు. జీపీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్ల సాధనకు అసెంబ్లీ సమావేశాల్లో కార్మికుల తరపున తనగొంతు వినిపిస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబటి బాలేశ్‌గౌడ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, నాయకులు లింగం, దేవరాజు, జిగిరి అమర్, ఎల్లం, కరుణాకర్, సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి అంజయ్య, జీపీ కార్మికుల సంఘం నాయకులు మైసయ్య, సురేందర్, శ్రీనివాస్, రాజు, పరశురాములు, దుర్గవ్వ, గాలవ్వ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండల కేంద్రంలో కార్మికులు కళ్లకు గంతలు కట్టి నిరసన తెలిపారు. సమ్మెకు బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌గౌడ్ సంఘీభావం వ్యక్తం చేశారు.

బెదిరింపులు మానుకోవాలి

దుబ్బాకరూరల్: కార్మికుల సమస్యలను పరిష్కరించి జీఓ ప్రకారం కనీస వేతనాలు వెంటనే అమలు చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన అన్నారు. దుబ్బాక పట్టణంలో పంచాయతీ కార్మికుల చేపట్టిన సమ్మెకు ఆమె మద్దతు తెలిపారు. సమ్మె చేస్తున్న కార్మికులను అధికారులు, ప్రజాప్రతినిధులు విధుల నుంచి తొలగిస్తామని చేసే బెదిరింపులను మానుకోవాలన్నారు. జీఓ నంబర్ 51 ప్రకారం అక్రమ తొలగింపులు మానుకోవాలన్నారు. అదేవిధంగా కార్మికుల సమ్మెకు రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి కత్తి కార్తీకగౌడ్ మద్దతు తెలిపారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు.

తొగుట(దుబ్బాక): ప్రజాప్రతినిధులు, అధికారులు కార్మికులను బెదిరింపులకు గురిచేయడం దుర్మార్గమని సీఐటీయూ జిల్లా కోశాధికారి భాస్కర్ అన్నారు. మండల కేంద్రంలో సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు.

హుస్నాబాద్: కార్మికులను పర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తించి వారి డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు సదన్ మహారాజ్ డిమాండ్ చేశాడు. పట్టణంలో దీక్షా శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు.

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని రవీంద్రనగర్ గ్రామ పంచాయతీ నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పోశయ్య, నరహరి, సాయికుమార్, చంద్రయ్య, లక్ష్మి, కలవ్వ, మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల జనగామ రహదారిపై కార్మికులు వంటావార్పు చేసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు సంఘీభావం తెలపగా మాజీ పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఫోన్‌లో సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, సబితశ్రీనివాస్, ఆకునూరు ఎంపీటీసీ శ్రీధర్, కొమ్ము రవి, గూడెం మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

కోహెడ(హుస్నాబాద్): కోహెడలో కళ్లకు గంతలు కట్టి కార్మికులు నిరసన తెలిపారు. సమ్మెకు బీజేపీ మండల నాయకులు సంఘీభావం తెలిపారు.



దుబ్బాక: సమ్మెకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ అధికార ప్రతినిధి కత్తి కార్తీకగౌడ్



చేర్యాలలో వంటావార్పుతో నిరసన



అక్కన్నపేటలో కళ్లకు గంతలు కట్టి నిరసన తెలుపుతున్న కార్మికులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా నుంచి నర్సాపూర్ చౌరస్తా వరకు నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటులో భాగంగా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సిద్దిపేట పట్టణ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ (ఆపరేషన్స్) పండరీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో పట్టణంలోని పటేల్‌పుర, అంబేడ్కర్‌నగర్, సంజీవయ్యనగర్, సాజీద్‌పుర, శంకర్‌నగర్, ఇంటిగ్రేడెట్ మార్కెట్, బోయగల్లి, పరిసర ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

మున్సిపల్ కార్మికుడిగా సర్పంచ్ భర్త

చెత్తబండిని అడ్డుకున్న జీపీ కార్మికులు



చెత్త బండిని అడ్డుకుంటున్న కార్మికులు

కొమురవెల్లి(సిద్దిపేట): మండల కేంద్రంలో జీపీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ చేపట్టిన సమ్మె గురువారం నాటికి 8వ రోజుకు చేరుకుంది. కార్మికులు పనిలోకి రాకపోవడంతో ఇళ్లల్లో చెత్త పేరుకుపోయింది. విషయం తెలుసుకున్న కొమురవెల్లి సర్పంచ్ సార్ల లత భర్త సార్ల కిష్టయ్య గ్రామ పంచాయతీ చెత్త ట్రాక్టర్ నడుపుతూ చెత్త సేకరిస్తుండగా ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని ట్రాక్టర్‌కు అడ్డంగా నిలబడి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేంతవరకు చెత్త బండిని తిరగనిచ్చేదిలేదన్నారు.

హాఫ్ మారథాన్ రన్‌ను విజయవంతం చేయండి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న స్టేషన్ హౌస్ ఆఫీసర్ మహేందర్

దుబ్బాక: ఆగస్టు 6వ తేదీన జిల్లా పోలీస్ శాఖ, మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించే హాఫ్ మారథాన్ రన్ పోటీలను విజయవంతం చేయాలని దుబ్బాక స్టేషన్ హౌస్ ఆఫీసర్ బత్తుల మహేందర్ అన్నారు. గురువారం రాత్రి దుబ్బాక మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి , ధర్మాజీపేట వార్డులో రన్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రన్‌లో పాల్గొనే యువకులు తమ మొబైల్ నంబర్‌తో పేరు నమోదు చేసుకోవాలని కోరారు. గెలుపొందిన వారికి నగదుతో పాటు బహుమతులు అందిస్తారన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది స్వామి, రమేశ్, ప్రవీణ్, పీఈటీలు దేవరాజ్, కుమార్ తదితరులున్నారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై నిరసన



రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

బెజ్జంకి(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్న ఉచిత విద్యుత్ అమలుపై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు బెజ్జంకి సబ్‌స్టేషన్ వద్ద గురువారం ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ రాజయ్య, శ్రీనివాస్‌గుప్తా, లక్ష్మణ్, తిరుపతి, మోహన్, భూమయ్య, అంజయ్య, శ్రీనివాస్, రమేశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.